సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యం

సింగాయిపల్లిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు, కమిషనర్ వెంకటగోపాల్.

శామీర్‌పేట, డిసెంబర్ 3:ప్రజా సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని సింగాయిపల్లి, హకీంపేట, పోతాయిపల్లి, తదితరవార్డుల్లో మంగళవారం అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. సింగాయిపల్లి, పోతాయిపల్లి వార్డుల్లో సుమారు రూ.96 లక్షలతో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే.సురేశ్, కమిషనర్ వెంకటగోపాల్, డీఈఈ సునీత, వార్డు ఆఫీసర్లు, స్థానికులు పాల్గొన్నారు.

ఆలయ అభ్యున్నతికి చేయూతనందిస్తాం

విగ్రహ ఏర్పాటుకు నగదును అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్, డిసెంబర్ 3 : ఆలయాల అభివృద్ధికి చేయూతనందిస్తామని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. చిలుకానగర్ చౌరస్తాలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయానికి విగ్రహాన్ని ఇప్పించడానికి చిలుకానగర్ కార్పొరేటర్ ముందుకువచ్చారు. ఈమేరకు ఆలయ కమిటీ ప్రతినిధులకు మంగళవారం కార్పొరేటర్ కార్యాలయంలో నగదు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆలయ ప్రతినిధులు ఉన్నారు.

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

చర్లపల్లి, డిసెంబర్ 3: ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్.ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారు పాదయాత్ర నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు మోహన్‌రెడ్డి, మహేశ్‌కుమార్, నర్సింగ్‌రావు, లక్ష్మణ్‌గౌడ్, సురేందర్‌గౌడ్, ప్రభాకర్, సత్యనారాయణ, నాధం, వెంకులు, హరినాయక్, మోహన్‌రెడ్డి, మల్లేశ్, రాంబాబు, ఆనంద్‌గౌడ్, చంద్రకళ, అప్పి, కృష్ణవేణి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏం సాధించారని..విజయోత్సవాలు?

ప్రజాపాలన విజయోత్సవ సభలో బీఆర్ఎస్ కార్పొరేటర్ మేక లలితాయాదవ్ మాట్లాడుతుండగా మైక్‌ను లాక్కొంటున్న కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

- ప్రజా పాలన కాదు... ప్రజలను పీడించే పాలన
- బీఆర్ఎస్ చేసిన అభివృద్ధే కనిపిస్తుంది...
- కాంగ్రెస్ చేసింది గుండు సున్నా
- జవహర్‌నగర్‌కు 'ఒక్క రూపాయైనా' కేటాయించారా?
- ప్రజా పాలన సభలో ప్రశ్నించిన కార్పొరేటర్ మేక లలితాయాదవ్

జవహర్‌నగర్, డిసెంబర్ 3: ఏం సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతున్నారని? ఇది ప్రజా పాలన కాదు... ప్రజలను పీడించే పరిపాలన, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు 'ఒక్క రూపాయైనా' కేటాయించిందా అంటూ కార్పొరేటర్ మేక లలితాయాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మేయర్ శాంతి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి, మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేక లలితాయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో జవహర్‌నగర్ అభివృద్ధి అట్టడుగుకు స్థాయికి చేరిందని, ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన ప్రగతే కనిపిస్తుందని, కాంగ్రెస్ ఏడాది పాలనలో కార్పొరేషన్‌కు నిధులు కేటాయించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని దుయ్యబట్టారు. ఏడాది పాలనలో పేద ప్రజల ఇండ్లపైకి బుల్డోజర్ తీసుకెళ్లి కూలగొట్టడమే విజయమా అంటూ నిలదీసింది. కార్పొరేటర్ లలితాయాదవ్ మాట్లాడుతుంటే కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి లేచి ఆమె మైక్‌ను లాక్కొని అధికార ప్రజాప్రతినిధిగా ప్రవర్తించడం విడ్డూరంగా ఉంది.జవహర్‌నగర్ అభివృద్ధి కోసం ప్రశ్నిస్తుంటూనే ఉంటానని, ఎవరో భయపెడితే భయపడనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్‌శ్రీనివాస్, కార్పొరేటర్లు, మేనేజర్ నగేష్, మెప్మా, ఆశకార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధులు ఎక్కడ?

ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు... తమ డివిజన్‌లలో ప్రజా అవసరాలను పట్టించుకున్న పాపానపోలేదని, మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహించే అధికార విజయోత్సవ సమావేశాల్లో కూడా కార్పొరేటర్లు కనిపిస్తలేరని, వారిని వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కోఆప్షన్‌సభ్యురాలి భర్త ముఖేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడాది నుంచి కార్పొరేషన్ మొఖం చూడని కార్పొరేటర్లు ఉన్నారని, వారికి వచ్చే జీతాభత్యాలు ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని కోరారు. జనాభాకు అనుగుణంగా పారిశుధ్య కార్మికులను పెంచాలని, నిత్యావసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచి ఆదుకోవాలని పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, డిసెంబరు3: సీఎం సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా మనిప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీలో రూ. 2.43 కోట్లతో చేపట్టిన ఆర్‌సీసీపైపులైన్ పనులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వజ్రేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారి పరామర్శ

కాప్రా: పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి,రాచకొండ పోలీస్‌కమిషనర్ సుధీర్ బాబు తల్లి గొట్టె శాంత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కరీంనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్లు మేకల సునీత రాముయాదవ్, శాంతి శ్రీనివాస్‌రెడ్డి, మీనా ఉపేందర్‌రెడ్డి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్
- బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నేతల హెచ్చరిక

నేరేడ్‌మెట్, డిసెంబర్ 3: మల్కాజిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకుంటే సహించేదిలేదని,అభివృద్ధిని అడ్డుకుంటుంది కాంగ్రెస్ నాయకులేనని, ఎమ్మెల్యే మర్రిని విమర్శిస్తే కబడ్దార్ అని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నారు. మంగళవారం గౌతంనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఇన్‌చార్జి జేఏసీ వెంకన్న ఆధ్వర్యంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి, నేరేడ్‌మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిపై ఘాటుగా విమర్శలు చేశారు. దానికి ఖండనగా మంగళవారం గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అనవసరంగా నియోజవర్గం ఎమ్మెల్యే మర్రిని విమర్శిస్తున్నారని అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలు వేసిన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేకు సరైన గౌరవం ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు విమర్శలు మాని ఎమ్మెల్యే మర్రి చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. మల్కాజిగిరి నియోజకవర్గానికి నిధులు రాకుండా కాంగ్రెస్ నేతలు అడ్డుకుంటున్నారని చెప్పారు. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న ఆర్‌యూబీల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేష్‌చమాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజయ్య, పరశురాంరెడ్డి, జేఏసీ వెంకన్న, రాముయాదవ్, అమీనొద్దీన్, రమేష్, పరమేష్, బాగ్యరాజ్, వంశీ ముదిరాజ్,ఉస్మాన్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈగా యశ్వంత్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 3: ఘట్‌కేసర్ ఏఈగా యశ్వంత్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఏఈని మున్సిపాలిటీ ఈడబ్ల్యూఎస్ కాలనీకి చెందిన ఆంజనేయులు, శేషిదారన్, రాధాకృష్ణ, మాజీ వార్డు దేవేందర్ ముదిరాజ్, రవీందర్, సురేష్ శాలువాతో సత్కరించారు.

నేడు అలియాబాద్‌లో ఉచిత వైద్య శిబిరం

శామీర్‌పేట, డిసెంబర్ 3: అలియాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మెడిసిటీ దవాఖాన మార్కెటింగ్ మేనేజర్ కుమారస్వామి, సత్యనారాయణ తెలిపారు. వివరాల కోసం 90141 48920, 9908579194ను సంప్రదించాలని కోరారు.

దివ్యాంగుల పింఛన్ పెంపు ఏమైంది?

అంతర్జాతీయ దివ్యాంగుల దినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న తెలంగాణ దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్

జవహర్‌నగర్,డిసెంబర్3: మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది గడుస్తున్నా దివ్యాంగులకు పెంచుతామన్న రూ.6వేల పింఛన్ ఏమైందని దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జవహర్‌నగర్ కార్పొరేషన్ అంబేద్కర్‌నగర్ ఎన్‌టీఆర్‌కాలనీలో దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబురాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోనార్ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సునిత, శ్రీను, ధన్‌రాజ్, మహేష్,రమేష్, అంకిత, సిద్ధమ్మ, వెంకటేష్, సమ్మయ్య, మహిళలు పాల్గొన్నారు.

భూ సేకరణలో ఎవ్వరూ నష్టపోకుండా చర్యలు

గ్రామ సభలో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న ఇండ్ల యజమానులు

- డిప్యూటీ కలెక్టర్ కుమార్
- 100 ఫీట్లకు పరిమితం చేయాలని ఇండ్ల యజమానుల నిరసన

మల్కాజిగిరి, డిసెంబర్ 3: ఎలివేటేడ్ కారిడార్ కోసం భూ సేకరణలో ఎవ్వరూ నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్ కుమార్ అన్నారు. అల్వాల్‌లోని సిద్ధార్థ వినయ్ విద్యానికేతన్ ఐటీఐ ఎమ్మార్ కృష్ణ గ్రౌండ్‌లో ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం కోసం స్థల సేకరణ నిమిత్తం స్థానిక ఇండ్ల యజమానులతో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎలివేటేడ్ కారిడార్‌ను నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఇందు కోసం స్థల సేకరణ చేయాల్సి ఉందని, ఇందులో భాగంగా అల్వాల్‌లో గ్రామ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందు కోసం 200 పీట్ల స్థలాన్ని సేకరించాలని ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. ఇండ్ల యజమానులు 100 ఫీట్లకు పరిమితం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాములు, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, సాయిబాబా, సతీశ్, రమాపతిరావు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

కేసర మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేస్తున్న ఆశ వర్కర్లు

శామీర్‌పేటలోని సివిల్ దవాఖాన ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ, ఆశ కార్యకర్తలు

ఆశ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

శామీర్‌పేట/కీసర,డిసెంబర్ 3: ఆశ కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆశవర్కర్లు మంగళవారం కీసరపీహెచ్‌సీ వద్ద,శామీర్‌పేట సివిల్ దవాఖాన ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. లెప్రసీ సర్వే కోసం ప్రారంభిస్తున్న ట్రైనింగ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మండల, జిల్లా స్థాయిలో ఆందోళనలు చేపడుతామన్నారు. సరిపడ్డ వేతనాలు ఇవ్వడం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఒక సర్వేకు మాత్రమే డబ్బులు ఇవ్వాలని, మిగతా మూడు సర్వేలకు సంబంధించి డబ్బులు ఇస్తేనే సర్వే చేస్తామని అన్నారు. ఫిక్సిడ్ వేతనానికి సంబంధించి జీవో ఇవ్వాలని, కరోనా నుంచి మా పరిస్థితులు మరింత దారుణంగా మారిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ (సీఐటీయూ) కార్యకర్తలు జ్యోతి, చిట్టెమ్మ, స్వప్న, సుజాత, మమత, సుజాత, పద్మా,స్వాతి, మాధవి, లలిత, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలల రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో విద్యార్థుల ప్రదర్శనలు.

శామీర్‌పేట, నవంబర్ 3: విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకుని ఉత్తమ ప్రతిభ కనబరిచినప్పుడే విజయాలు సాధ్యమౌతాయని బీసీ గురుకుల పాఠశాలల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీలు జీ.తిరుపతి, శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే బాలుర పాఠశాలల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంగళవారం తుర్కపల్లిలోని క్యాంపస్‌లో వారు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ గురుకుల బాలుర రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని పాఠశాలతో పాటు జిల్లా, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈనెల 6వ తేదీ వరకు జరిగే క్రీడా పోటీల్లో ఉమ్మడి 10 జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్‌సీవో ఆదిత్య వర్మ, రంగారెడ్డి జిల్లా యాదయ్యగౌడ్, తుర్కపల్లి ప్రిన్సిపాల్ వై.రవికుమార్, ఏటీపీజేఅనిల్‌కుమార్, డీడబ్ల్యుఏనర్సింలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

ఉప్పల్, డిసెంబర్ 3: విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రామంతాపూర్ గోకుల్‌నగర్‌లో తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాళ్లబండి కుమారస్వామి, భీష్మాచారి, కేఎన్‌చారి. రవీందర్‌చారి, అశోక్‌చారి, మల్లేశం, ఎర్రం శ్రీనివాస్, బి.రాములు, శ్రీనివాస్, పాల్గొన్నారు.

శామీర్‌పేట: కాసోజు శ్రీకాంత్‌చారి వర్ధంతి సందర్భంగా మూడుచింతలపల్లిలో ఆయన చిత్రపటానికి విశ్వకర్మ మండల అధ్యక్షుడు బాలకృష్ణతో పాటు గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఆంజనేయులుచారి, మహేశ్‌చారి, సురేశ్, నర్సింహులు, మాజీ వార్డు సభ్యుడు యాదగిరి, బస్వారెడ్డి, జహంగీర్‌చారీ, వెంకటేశ్‌చారి, రాములుచారి, విష్ణుచారి, కృష్ణచారిలు నివాళులర్పించారు.

బోడుప్పల్:శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా బోడుప్పల్ విశ్వకర్మ అధ్యక్షుడు శ్రీనివాస్‌చారి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలోకృష్ణబ్రహ్మచారి, సోమయ్యచారి, రాములుచారి, దనుంజయచారి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 3: ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం మూడో రోజుకు చేరుకుంది. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలో కూర్చున్న సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కొండాపూర్ గ్రామానికి చెందిన సుధాకర్, జంగయ్య, లింగారెడ్డి, సుదర్శన్ రెడ్డికి పోచారం మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు బండారి అంజనేయులు, బేతాళ నర్సింగ్ రావు, నాయకులు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్ సాయిరెడ్డి తదితరులు.

సీపీఎం పార్టీ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ఘట్‌కేసర్‌లోని సీపీఎం కార్యాలయంలో జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు చింతల యాదయ్య తదితరులు.

ఉప్పల్, డిసెంబర్ 3: సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిజాంపేట ప్రగతినగర్‌లో జరిగే మహాసభల పోస్టర్‌ను మంగళవారం నాచారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు గణేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, ప్రభుత్వాలు దిగివచ్చేవరకు పార్టీ నిరంతర పోరు చేస్తుందన్నారు. ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు వెంకన్న, భాస్కర్, నాగమణి, జానకమ్మ, సరోజ, నాగయ్య, దేవేందర్, యాకయ్య, సుభాషిణి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ రూరల్: విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా నాయకులు చింతల యాదయ్య అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఈ నెల 7,8 తేదీల్లో జరిగే సీపీఎం జిల్లా మహా సభల పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల సీపీఎం కార్యదర్శి ఎన్ సబిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు సునిత, శ్రీకాంత్ గౌడ్, స్వామి దశరథ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

కీసర, డిసెంబర్ 3: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్ సూచించారు. కీసరలోని సెరినిటీ పాఠశాలో డ్రగ్స్ నిర్మూలనపై మంగళవారం ఎస్సై వెంకటేశ్ 9,10 తరగతుల విద్యార్థులకు అవగాహన కల్పించారు.

కీసరలోని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటేశ్

బెదిరింపు కేసులో నిందితుడికి జైలు

నేరేడ్‌మెట్,డిసెంబర్3:బెదిరింపు కేసులో నిందితుడికి రెండేండ్ల జైలు శిక్ష విధిస్తూ మల్కాజిగిరి జుడిషల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ తెలిపారు. ఎల్‌బీనగర్ కృపాకాంప్లెక్స్, నేరేడ్‌మెట్‌లో నివాసం ఉంటున్న బొడుసు కల్యాణ్ యాద వ్(27) వృత్తి లేబర్‌గా పనిచేస్తుంటాడు. 2022, 2023 సంవత్సరంలో బెదిరింపు కేసులో నేరేడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. పోలీసులు సాక్ష్యాధారాలతో చార్జీషీట్ దాఖలు చేసి సాక్ష్యులనుప్రవేశ పెట్టారు. మొదటి కేసులో రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష,వెయ్యి జరిమాన,రెండో కేసులో రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.2వేలు జరిమానాను విధిస్తూ మంగళవారం కోర్టు తీర్పునిచ్చినట్లు సీఐ తెలిపారు.

కీసర గుట్టకు కార్తీక మాసం ఆదాయం రూ.1,32,33,779

కీసర, డిసెంబర్ 3: కార్తీక మాసంలో కీసరగుట్టలోని స్వామి హుండీ ఆదాయం రూ.కోటి 32లక్షల 33వేల779లు వచ్చిందని ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ కార్యనిర్వాహణాధికారి కట్టా సుధాకర్‌రెడ్డి తెలిపారు. కీసరగుట్టలో మంగళవారం దేవాదాయ శాఖ రంగారెడ్డి జిల్లా సహాయ కమిషనర్ టి.శేఖర్, ఆలయ చైర్మన్ ,ఈవోల ఆధ్వర్యంలో స్వామి వారి హుండీలను లెక్కించారు. హుండీ ద్వారా స్వామి వారికి రూ.30,52,236లు, ప్రసాదాలు, అభిషేకాలు, దర్శనం టిక్కెట్ల ద్వారా మొత్తం రూ.1,01,81,543లు వచ్చాయి. స్వామి వారికి కేవలం అభిషేకాలు, హుండీ ద్వారా కలిపి మొత్తం రూ.1,32,33,779ల ఆదాయం వచ్చింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అదనంగా రూ.29లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు.కార్తీక మాసం వేడుకలు విజయవంతం చేసిన పోలీసుశాఖకు, ఆలయ సిబ్బందికి, వేద పండితులకు ఆలయం తరుపున వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అధ్యాపకుడిపై విద్యార్థిని ఫిర్యాదు

మేడ్చల్, డిసెంబరు 3 : తనను అధ్యాపకుడు వేధిస్తున్నాడని విద్యార్థిని ఫిర్యాదు చేసిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డబిల్‌పూర్ గ్రామంలో ఉన్న ఓ కళాశాలలో ఓ విద్యార్థిని చదువుతూ అక్కడే ఉన్న వసతి గృహంలో నివాసం ఉంటుంది. అనాథ అయిన తనను కళాశాల అధ్యాపకుడు వినయ్‌కుమార్ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని కళాశాల డైరెక్టర్ జోజిరెడ్డికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుతో వేధింపులు మరింత ఎక్కువ కావడం తో మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు సదరు విద్యార్థి తెలిపింది. ఈ విద్యార్థిని ఫిర్యాదు మేరకు పోలీసులు క